GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 96 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 13-12-2024 | పేజీలు : 3

నాలుగు రోజులు ధరణి సేవలు బంద్

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజుల పాటు ధరణి పోర్టల్ సేవలు బంద్ కానున్నాయి. డేటాబేస్ వర్షన్ అప్‌గ్రేడ్ చేయనున్న నేపథ్యంలో ధరణి సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయానికి ఈ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ ముగియనుంది. కాబట్టి ఈ మధ్యకాలంలో ధరణి సేవలు అందుబాటులో ఉండవని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నిజానికి గత మూడు రోజుల నుంచే ధరణి సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం నుంచి ధరణి ఓటీపీలు కూడా రావడం లేదని మీ సేవా నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. అంతకంటే ముందు రెండు రోజులు ధరణి పోర్టల్ ద్వారా కేవలం సేల్ డీడ్ మాత్రమే అయ్యాయని చెబుతున్నారు. టీఎం 33, గిఫ్ట్ డీడ్స్ వంటి మాడ్యుల్స్ పనిచేయలేదని అంటున్నారు.

పారిశ్రామికవేత్తలకు.. మనో ధైర్యం

- కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి
- ఉద్యోగాల కల్పన ప్రధానమైన అంశం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

టీ మీడియా, డిసెంబర్ 12,అమరావతి:కలెక్టర్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశంప్రతి జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనేది ప్రాతిపదికగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రెండో రోజు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆ శాఖ ప్రగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.. 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి జిల్లాలోనూ ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి? వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాల పట్ల కలెక్టర్లు శ్రద్ధకబరచకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించకపోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.

రైతులను భాగస్వాములను చేయండి

జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులందరరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడు వారిని భాగస్వాములను చేసి అంతిమంగా భూములిచ్చిన రైతులు ఎక్కువ లబ్ది పొందేలా కలెక్టర్లు వ్యవహరించాలన్నారు. దీనికి అమరావతి రాజధానికి చేపట్టిన భూ సేకరణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

అనుమతుల జాప్యం తగదు

పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో అదికారులు, జిల్లా కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూడదన్నారు. జాప్యం జరిగితే ఒక్కోసారి మనవద్ద పెట్టుబడి పెట్టడానికి వచ్చిన పరిశ్రమలు వెళ్లిపోయే ప్రమాదముంటుంది. కొన్ని పెద్ద, పెద్ద పరిశ్రమల స్థాపన ప్రతిపాదనలకు అనుమతులు ఆరు నెలలు, సంవత్సరం ఆలస్యమైతే కొన్నిసార్లు ఆ ప్రాజెక్టే సాధ్యం కాకుండా పోయే ప్రమాదముంటుందన్నారు.

అనుకూల వాతావరణం కల్పించాలి

గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామివేత్తలు బయపడే పరిస్థితులు నెలకొన్న విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశ్రమ పెట్టడానికి వచ్చిన వారిని గత ప్రభుత్వంలో బెదిరించారు. వారిని ఇబ్బందుల పాలు చేశారు. కొంతమంది పరిశ్రమలు పెట్టినవారు భయపడి పొరుగు రాష్ట్రాలకు పారిపోయారు. వారు పోతూ పోతూ మేం ఇక జన్మలో ఏపీలో పెట్టుబడులు పెట్టమని ఆవేదన వ్యక్తం చేస్తూ వెళ్లిన రోజులున్నాయని సీఎం చెప్పారు. ఇప్పుడిప్పుడే పరిస్థితిని గాడిలో పెడుతున్నాం. పెట్టుబడులు పెట్టడానికి ఏపీలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం. అలాంటి అనుకూల వాతావరణాన్ని పునర్నిమించేందుకు జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలన్నారు.

భూ సేకరణలో కలెక్టర్లదే కీలక పాత్ర: యువరాజ్

జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన భూ సేకరణకు సంబంధించి జిల్లా కలెక్టర్లదే కీలకపాత్ర అని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని కోరారు. ప్రతి కుటుంబానికో పారిశ్రామికవేత్త అనే నినాదంతో ప్రభుత్వం ముందుకెళుతోందని, దీనిని సాధిండంలో భాగంగా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలపై సర్వే చేస్తున్నామని, అది జిల్లాల్లో సవ్యంగా జరిగేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలున్నాయని, అలాగే 34 లక్షల ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. దీనిపైన క్షేత్రస్థాయిలో సర్వే సరిగ్గా జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐటీ పార్కుల కొరకు భూములు గుర్తించండి

రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐటీ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి సంబంధించి భూములు గుర్తించడానికి కలెక్టర్లు పనిచేయాలన్నారు. విశాఖపట్నంలోని మధురవాడ, కాపులుప్పాడలో 200 ఎకరాల్లో ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నామని, దీనికి సంబంధించిన స్థలాన్ని గుర్తించాలన్నారు. అలాగే మంగళగిరిలో ఐటీ పార్కు ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల స్థలం గుర్తించాలన్నారు. కడపలోని కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే తిరుపతిలో కూడా ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్ కొరకు 500 ఎకరాల స్థలం గుర్తించే అంశంపైనా ఆ జిల్లా కలెక్టరు ప్రయత్నించాలని కోరారు. అలాగే తిరుపతి నగర పరిధిలో ఐటీ పార్కు ఏర్పాటుకు 50 ఎకరాల స్థలం కావాలన్నారు. తిరుపతిలో నేషనల్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటుకు అవసరమైన 15 ఎకరాల స్థలాన్ని కూడా వెంటనే గుర్తించాలని కోరారు.

వన్ నేషన్ వన్ ఎలక్షన్

- జమిలి ఎన్నికలకు కేబినెట్ ఆమోదం

టీ మీడియా, డిసెంబర్ 12,ఢిల్లీ:జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది.జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ %శీ% పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు.అసలు జమిలి ఎన్నికలు సాధ్యమేనా? జమిలిని అమలు చేయాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం.1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది.జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరుచడానికి తగినన్ని గోడౌన్లు కూడా సమస్యగా మారింది. 15 ఏండ్లకోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40% వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే.. 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది.జమిలి వల్ల లాభాలు చూస్తే.. తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టిసారించవచ్చు. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది.నష్టాలు కూడా ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

బీఆర్ఎస్ x కాంగ్రెస్

మళ్లీ తెరపైకి పేర్లు, విగ్రహాలు

-హీటెక్కిన పాలిటిక్స్

టీ మీడియా, డిసెంబర్ 12,హైదరాబాద్ బ్యూరో:తెలంగాణలో రాజకీయ వేడి కొనసాగుతుంది. నిన్న మొన్నటి వరకు తెలంగాణ తల్లి విగ్రహంపై బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కరి మీద మరొక్కరు దుమ్మెత్తిపోసుకున్నారు. ఆ వివాదం ముగియక ముందే మాజీ మంత్రి కేటీఆర్ రాహుల్ గాంధీకి లేఖ రాశారు. అందులో కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. చేతి గుర్తుకు ఓటేస్తే చేతకాని సీఎంని తెలంగాణ నెత్తిన రుద్దారని లేఖలో ఆయన విమర్శించారు. సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోందన్నారు. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది రాహుల్ చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని దుయ్యబట్టారు. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోందని, ఎన్నికల టైంలో ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని కాంగ్రెస్ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయిందని మండిపడ్డారు.డిక్లరేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయిందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్‌లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయిందని పేర్కొన్నారు. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన రాహుల్‌కి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయిందని విమర్శించారు. ప్రగతిపథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం రాహుల్ కన్నెత్తి చూడకపోవడంతో నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై రాహుల్‌కి ఉన్న శ్రద్ధ, ప్రజలకు ఇచ్చిన మాటపై లేదన్నారు. తాము పదేళ్లలో పేదల బతుకులు మార్చమని, తప్ప పేర్లు మార్చలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. తాము తలుచుకుంటే రాజీవ్ పేర్లు, ఇందిరా విగ్రహాలు ఉంటాయా ? అని ఘాటుగా లేఖ రాశారురాహుల్‌గాంధీకి కేటీఆర్ లేఖ రాయడంపై టీకాంగ్రెస్ ఎంపీలు నిప్పులు చెరిగారు. ఓర్వలేకే రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ విషం కక్కుతున్నారని ఎంపీ మల్లు రవి మండిపడ్డారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో రాహుల్‌గాంధీకి తెలుసన్నారు. మరో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాం నాయక్‌లు కూడా కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని.. ఖబద్దార్ అంటూ హెచ్చరించారు.

జైల్లో లగచర్ల రైతుకు గుండెనొప్పి..

-సంకెళ్లతో ఆస్పత్రికి

-ఘటనపై సీఎం సీరియస్

టీ మీడియా, డిసెంబర్ 12,సంగారెడ్డి: రైతు పేరు హీర్యానాయక్. ఈయనకు గుండెపోటు వస్తే పోలీసులు సంకెళ్లు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారు. రైతుకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి రెఫర్ చేశారు. రైతుకు సంకెళ్లు వేసి ఆస్పత్రికి తరలించడంపై బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు మండిపడ్డారు. సంకెళ్లు వేసి తీసుకెళ్లడానికి హీర్యానాయక్ ఏమైనా ఉగ్రవాదా అని ప్రశ్నించారు హరీశ్‌రావు. గుండెపోటు వస్తే కరుడుగట్టిన నేరస్తుడిని సైతం అంబులెన్స్‌లో తరలిస్తారని.. అలాంటిది అన్నదాతకు హార్ట్ ఎటాక్ వస్తే సంకెళ్లు వేసి పోలీస్ వాహనంలో తరలించడం అమానవీయమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు కేటీఆర్. రాష్ట్ర గవర్నర్ ఈ అంశంపై విచారణకు ఆదేశించాలన్నారు. రాహుల్ గాంధీకి నిజంగా హృదయం ఉంటే, గిరిజనులపై ప్రేమ ఉంటే గిరిజన రైతులపై పెట్టిన కేసులు రద్దు చేయాలని రేవంత్ రెడ్డిని ఆదేశించాలన్నారు. లగచర్ల గిరిజన రైతుకు బేడీలు వేయడంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు బేడీలు వేయడమే రైతు రాజ్యమా అని నిలదీశారు.

ఘటనపై సీఎం సీరియస్

లగచర్ల రైతుకు సంకెళ్లు వేసి ఆస్పత్రికి తరలించడంపై విమర్శలు వెల్లువెత్తడంతో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. జైలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుకు సంకెళ్లు వేయడంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇలాంటి చర్యలను ప్రజా ప్రభుత్వం ఉపేక్షించదన్నారు రేవంత్ రెడ్డి. కాగా లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన 45 మంది రైతులు.. సుమారు 30 రోజులుగా.. సంగారెడ్డి జైలులో ఉంటున్న విషయం తెలిసిందే.

ప్రజలు సంతృప్తిగానే ఉన్నారు

-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

టీ మీడియా, డిసెంబర్ 12,ఢిల్లీ: తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఎక్కడ వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ఉదయం తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ%శ%ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు.కాగా, మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు.

హైడ్రాకు అందరూ సమానమే .

హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు భట్టి. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని వివరించారు.తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందని మల్లు తెలిపారు.తాము కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డామని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు భట్టి.

పార్లమెంటు వెలుపల నిరసనలు.

-. 2 గంటలకు వాయిదా

టీ మీడియా, డిసెంబర్ 12,న్యూఢిల్లీ : పార్లమెంటు సమావేశాలు గత రెండు వారాలుగా ఉభయ సభల వాయిదాల పర్వంతో కొనసాగుతున్నాయి. నేడు (గురువారం) ఉదయం రాజ్యసభ ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. సభలో ప్రముఖ బిలియనీర్ జార్జ్ సోరెస్‌పై చర్చకు రావడంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్‌పై ప్రతిపక్ష నేతలు అవిశ్వాస తీర్మానానికి నోటీసులిచ్చారు. ఈ నోటీసు వల్ల ఈరోజు సభ సజావుగా జరిగే అవకాశం లేదని తెలుస్తోంది. కాగా, మరోవైపు లోక్‌సభలో కూడా చర్చలు సజావుగా జరగడం లేదు. ప్రతిపక్షనేతలు గురువారం ఉదయం పార్లమెంటు వెలుపల అదానీ ముడుపుల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం జెపిసి (జాయింట్ పార్లమెంటరీ కమిటీ)ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. 'దేశ్ బిక్నే నహిం దేంగే (దేశాన్ని అమ్ముకోనివ్వం) అంటూ రాసిన ప్లకార్డులను పట్టుకుని నిరసన తెలిపారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రైస్ మిల్లులు

౨పట్టణ నడిబొడ్డున ఉండడంతో ప్రజలకు రోగాలు

౨-జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేకు అఖిలపక్ష ఐక్యవేదిక విన్నపం

టీ మీడియా, డిసెంబర్ 12, వనపర్తి బ్యూరో : పట్టణ నడిబొడ్డున ఉండి. ప్రజల ఆనారోగ్యాలు, ప్రాణాలకు హాని చేస్తున్నందున మిల్లులను తరలించి ప్రజలను కాపాడాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేకు విన్నపం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక .వనపర్తి జిల్లా కేంద్రంలోని నాలుగవ వార్డ్ లోకనాథ్ రెడ్డి మిల్లు, 22వ వార్డు ఫరీద్ మిల్లు, 28వ వార్డు సత్యనారాయణ మిల్ , 30 వార్డ్ నాగేందర్ మిల్లు, 31 వ వార్డు ప్రతాప్ రెడ్డి మిల్లు, ఊరి నడిబొడ్డిన ఉన్నాయి. వీటిపై చాలా రోజులుగా ప్రజలు పలు విధాలుగా ఫిర్యాదు చేస్తూ, మిల్లులను తొలగించాలని ప్రజావాణి ద్వారా, ఐక్యవేదిక ద్వారా విన్నపాలు చేస్తున్నా చర్యలు తీసుకోవడం లేదనీ, గురువారం ప్రజలు మళ్లీ ఐక్యవేదికను ఆశ్రయించిన వెంటనే పలు మిల్లులను పరిశీలించిన ఐక్యవేదిక నాయకులు, ప్రతి మిల్లు దగ్గర రోడ్డుపై వెళ్తున్న పాదచారుల, వాహన దారుల కళ్ళల్లో దుమ్ము పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే ఈ మిల్లులను ఊరి బయటకు పంపించాలని డిమాండ్ చేస్తూ గురువారం కార్యక్రమం చేయడం జరిగింది. లేనియెడల దీనికి సంబంధించిన అధికారులపై వనపర్తికి వస్తున్న ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. ఊరి నడిబొడ్డులో ఉండి ప్రతినిత్యం దుమ్ము వెలువరించే ఈ మిల్లులు ప్రజల ఆరోగ్యాన్ని చెడగొడుతున్నాయని అలాగే ఈ మిల్లుల ద్వారా వచ్చే దుమ్ము, దూళి ప్రజల ఇళ్లలోకి, ఇంటి పైకి పడి ప్రతిరోజు గృహినులకు ఇబ్బంది కలిగిస్తుందని ఈ సమస్య తీవ్రతను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలనీ ప్రజలు అఖిలపక్ష ఐక్యవేదిక ద్వారా హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బి.ఎస్.పి టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శరత్ చంద్ర, 4, 22, 28, 30 ,31 వాడు ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారలే

౨- సమాచార పట్టికలో పాత అధికారుల పేర్లే దర్శనం

౨పేర్లు మార్చడంలో అధికారుల నిర్లక్ష్యం

టీ మీడియా, డిసెంబర్ 12, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలోని కొన్ని మండలాలలో సమాచార పట్టికలో గత ప్రభుత్వంలో పని చేసిన, సంబంధించిన అధికారుల పేర్లు ఇంకా దర్శనమిస్తున్నాయి. గత ప్రభుత్వాలు మారి సంవత్సరం కావస్తున్న మండలలో ఉన్నతాధికారులు సమాచార పట్టికను మార్చకపోవడంతో జర్నలిస్టులు, మేధావులు, ప్రతిపక్ష నాయకులు, ప్రజలు ఈ పట్టికను చూసి నవ్వుకుంటూ విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వం పాలించిన అటువంటి అధికారుల పేర్లు కనిపిస్తుంటే కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న జిల్లా, మండల అధికారుల తీరుపై పలు విమర్శలు కుప్పిస్తున్నాయి. గత కొద్ది రోజుల

క్రితం కొత్తకోట, మదనపురం ఎమ్మార్వో కార్యాలయంలో అధికారులు మారిన రెండు నెలలుగా అలాగే ఉంటే టీ మీడియా ప్రతినిధి గంధం రవికుమార్ ప్రచురించిన కథనానికి స్పందించిన తహసిల్దార్లు వెంటనే బోర్డులు మార్చారు. పత్రికా రిపోర్టర్లు, ప్రజలు చెప్పేంత వరకు అధికారులకు తెలియదా ? అంటే ఎవరో చెప్తేనే పని చేస్తారా ? లేకపోతే పని చేయరా ? అని ప్రజలు చర్చించు కుంటున్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం బోర్డు కూడా అలాగే ఉంది. నుశిత జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి గత కొన్ని నెలల క్రితం గద్వాలకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ప్రస్తుతం ఇంచార్జి సుబ్బారెడ్డి ఉన్నారు. బీసీ వెనుకబడిన తరగతుల అధికారి ఇన్చార్జిగా ఉన్నారు. కానీ బోర్డు పైన ఇంకా పేరు మాత్రం మారలేదు. ఇదంతా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సామాన్య ప్రజలకు అందుబాటులో లేక పోవడం జరుగుతుంది. కేవలం నెల జీతం కోసమే పని చేస్తూ వెళ్ళిపోతున్నారు అని మండల, జిల్లా ప్రజలు అనుకుంటున్నారు. కాబట్టి జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అధికారులు మారినా బోర్డులు మార్చని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు, మేధావులు కోరు తున్నారు.

ప్రారంభమైన అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు

టీ మీడియా,డిసెంబర్ 12, ఆత్మకూరు : హరిహర పుత్ర అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణం తుది దశకు చేరింది. ఈనెల 14వ తేదీన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు, ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులు వేలాదిగా హాజరుకావాలని అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వాహకులు డాక్టర్ శ్రీధర్ గౌడ్, గాడి లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రతిష్టాపనకు కావాల్సిన విగ్రహాలు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు భక్తిశ్రద్ధలతో విగ్రహాలకు ప్రత్యేక పూజలు

చేసి ఊరేగింపుగా ట్రాక్టర్ల పై తీసుకొని అయ్యప్ప మాలదారులు, పట్టణ ప్రముఖులు, మహిళలు, ఈ ఊరేగింపులో పాల్గొని అయ్యప్ప స్వామి దేవాలయానికి బయలుదేరుతారు. మూడు రోజులపాటు ప్రముఖ వేద పండితుడు గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు జరుగుతాయని, మధ్యాహ్నం,రాత్రి స్వాములకు మరియు భక్తులకు అల్పాహారం ఉంటుందని గురుస్వాములు అనిల్, గోవర్ధన్,గాడి లక్ష్మణ్ ఎస్.టి.డి సీను, మెకానిక్ శీను,జిన్నారం శీను, కూరగాయల రఘు, దివాకర్ భరత్,తోట రవి, బాలు రఘు,ఎల్లయ్య, వెంకట రాములు, నాగరాజు తెలిపారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ సీఎం జగన్..

టీ మీడియా, డిసెంబర్ 12,అమరావతి: క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన క్రిస్మస్ పర్వదినం (డిసెంబరు 25) సమీపిస్తోంది. ఈ నేపథ్యంలో, తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో నేడు సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్, ఆయన మేనత్త వైఎస్ విమలమ్మ, ఇతర వైసీపీ నేతలు, క్రైస్తవ మతపెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ తన మేనత్తతో కలిసి కేక్ కట్ చేశారు. పలువురిని ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. దీనికి సంబంధించిన వీడియోను వైసీపీ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది.

మళ్లీ దద్దరిల్లిన దండకారణ్యం..

-12 మంది మావోయిస్టులు మృతి..

టీ మీడియా, డిసెంబర్ 12,అబూజ్‌మడ్:అడవిలో ఒక్కసారిగా అలజడి.. దండకారణ్యం దద్దరిల్లుతోంది.. తుపాకుల మోతలతో రక్తమోడుతోంది. పచ్చని అటవీప్రాంతం ఎరుపెక్కుతోంది..ఇలా ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం వరుస ఎన్‌కౌంటర్లతో రక్తసిక్తమవుతోంది. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఏడాది కాలంగా భీకర పోరు జరుగుతోంది. ఈ భీకరపోరులో భారీ సంఖ్యలో మావోయిస్టులుచనిపోతున్నారు. తాజాగా.. ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం తుపాకుల మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు.అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య గురువారం ఉదయం ఈ భీకర కాల్పులు జరిగాయి. ఈ ఎదురు

కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు హతమైనట్లు సమాచారం. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళ్లిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది.. తెల్లవారుజాము 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని.. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు ఇందులో పాల్గొన్నాయని అధికారులు పేర్కొంటున్నారు.యాంటీ నక్సలైట్ ఆపరేషన్?లో భాగంగా అడవులను భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి.. గతనెల లోనూ భారీ సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యాయి. ఈ ఏడాదిలో మార్చి నుంచి ఇప్పటివరకు దాదాపు ఏడు భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. 200 మందికి పైగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.

అక్టోబర్ నెలలో భారీ ఎన్‌కౌంటర్..

చత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ- నారాయణపూర్ సరిహద్దులోని అబూజ్‌మాఢ్ అటవీప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఏకంగా 38మంది మావోయిస్టులు హతమవడంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దేశంలోనే అతిపెద్ద ఎన్‌కౌంటర్‌గా రికార్డ్‌లకెక్కింది.ఇటీవల జరిగిన ములుగు ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు.. ఇలా వరుస ఎన్‌కౌంటర్లతో అటవీ ప్రాంతాల్లో హైటెన్షన్ నెలకొంది..

60 ఏళ్లలో సాధించలేనిది..

-రెండు దశాబ్దాల్లో సాధించాం

-కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

టీ మీడియా, డిసెంబర్ 12,ఢిల్లీ:భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత దశాబ్ద కాలంలో 2014లో 4,780 మెగావాట్ల నుంచి 2024 నాటికి 8,081 మెగావాట్లకు చేరుకుందని కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2031-32 నాటికి అణుశక్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది అణు విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అనేక ఇతర ప్రాజెక్టులు ప్రీ-ప్రాజెక్ట్ దశలో ఉన్నాయని, అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించడంలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. 10 అణు రియాక్టర్లకు పెద్దమొత్తంలో ఆమోదం, పెరిగిన నిధుల కేటాయింపులు, ప్రభుత్వ రంగ సంస్థలతో సహకారం, పరిమిత ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సహా అనేక కార్యక్రమాల వల్ల అణు విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్దాల్లో సాధించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ రంగం వంటి వివిధ రంగాలలో అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఆయన థోరియంపై కూడా మాట్లాడారు. భారత్ దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భారత్ యురేనియంపై ఆధారపడడం తగ్గించాలని చూస్తుందని.. అందుకే భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.గత 10 ఏళ్లలో భారతదేశం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు అయినట్లు, 2031-32 నాటికి మూడు రెట్లు పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. 2031-32, 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.2014 తర్వాత రాజకీయ నాయకత్వం అందించిన ఎనేబుల్ పరిసరాలు కీలకంగా మారినట్లు వెల్లడించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

టీ మీడియా, డిసెంబర్ 12, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణంలో 7 వ వార్డుకు చెందిన వనం వెంకటస్వామి మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ నక్క రాములు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. నాయకులు శ్రీనివాసులు, గాడిదల బాలస్వామి అందరూ కలిసి మరణించిన వనం వెంకటస్వామి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 12,హైదరాబాద్ బ్యూరోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, సామాజిక సర్వే తదితర అంశాలపై సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి. ఈకార్యక్రమంలో సీఎం సలహాదారు, సీఎస్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి 500 మందికి ఒక సర్వేయర్‌ను నియమించుకోవాలన్నారు.సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ముందు రోజు రాత్రే ప్రజలకు సమచారం ఇవ్వాలని.. స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తుల విషయంలో పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్‌లు సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు మంత్రి.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియని.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్లు కలెక్టర్లకు మంత్రి పొంగులేని సూచించారు.

ర్యాగింగ్ నేరం

- దోషులుగా నిలువొద్దు

౨-జిల్లా కలెక్టర్,ఎస్పీ

టీ మీడియా, డిసెంబర్ 12, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ క్రైమ్, ర్యాగింగ్ లపై విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరై దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఈ విధంగా సాధించాలని ఈ సందర్భంగా అధికారులు తమ జీవితంలో సక్సెస్ అవ్వడానికి స్కూలు కళాశాల నుండి, పోటీ పరీక్షలకు ఏ విధంగా చదివారు, చదివిన విధానం ఉన్నత లక్ష్యానికి చేరడానికి పడ్డ కష్టాన్ని, కష్టపడే తత్వాన్ని, జీవితంలో సక్సెస్ అయిన విధానాన్ని వారి యొక్క జీవిత పాఠాలను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మెడికల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది చట్టరిత్యా నేరం, ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడినట్లైతే శిక్షార్హులు అవుతారన్నారు. కొంత మంది విద్యార్థులు ర్యాగింగ్ చేస్తూ, ఇతర విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి, ఆనందిస్తున్నారని. మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, మాదకద్రవ్యాల ఉనికి లేకుండా చేయడానికి జిల్లాలో ప్రత్యేకంగా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ను ఏర్పాటు చేసి, విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గంజాయి, గుట్కా, సిగరెట్ వంటి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైతే, మత్తులో జీవితాలు చిత్తు అవుతా యన్నారు.విద్యార్థిని, విద్యార్థులు మొదటగా చదువు పై దృష్టి సారించాలని, అనవసర సరదాలకు పోయి, కష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. మీ తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కష్టపడి చదివి భవిష్యత్తులో ఉత్తమ డాక్టర్లుగా ఎదగాలని సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీసింగ్, గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళి చట్టం ముందు దోషులుగా నిలుబడవద్దన్నారు. విద్యార్థులు నూతన చట్టాల గురించి అవగాహన కలిగి, చట్టాలకు లోబడి ఉండాలని మెడికోలకు సూచించారు. విద్యార్థులు అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాధానాలు చెబుతూ, మీ అందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకరావలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాలు సమూలంగా నిర్మూలించుటలో యువత పోలీసులకు సహకరించాలని తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారి తీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. కావున దానిని ఆది నుంచి తొలగించాలని కోరారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సైబర్ క్రైమ్: నేటి సమాజంలో సాంకేతికత పెరుగుదలతో పాటు సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయని వాటీ పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, వీటిపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనవసరమైన లింకులు ఓపెన్ చేయరాదని, ఓటిపిలు ఇతరులకు తెలపరాదని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఒకవేళ నేరానికి గురి అయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సునందిని , వనపర్తి ఎమ్మార్వో, రమేష్ రెడ్డి, వనపర్తి రూరల్ 2వ ఎస్సై, బాలయ్య, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఎస్సైనీ సన్మానించిన పగిడాల శ్రీనివాస్

టీ మీడియా డిసెంబర్ 12 చిన్నంబావి:చిన్నంబావి మండల నూతన ఎస్ఐ గా యం.జగన్ మోహన్, బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ ఎస్పీ ఆఫిస్ లో విఆర్ గా ఉన్న యం.జగన్ మోహన్, ట్రాన్స్ఫర్ పై చిన్నంబావి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా డా" పగిడాల శ్రీనివాస్, ఏస్ఐ నీ శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం చిన్నంబాయి మండల ప్రజలకు సమాన న్యాయం చేకూర్చాలని అదేవిధంగా మండ లంలోనీ గ్రామాలలో ఎలాంటి దొంగతనాలకు పాల్పడిన వారిని ఇకపై దొంగతనాలు జరగకుండా కాపాడాలని ఆయన మాట్లాడారు శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు.

రైతులకు సాగుభూమికి దారి లేక నరకయాతన

- ఎమ్మెల్యే చెప్పిన వినని అధికారులు

- రైతులకు బెదిరింపులు

టీ మీడియా, డిసెంబర్ 12, వనపర్తి బ్యూరో : తాతలు,ముక్తాతలు కాలం తండ్రుల కాలం నుంచి భూముల్లో దశాబ్దాలపాటు పంటలు పండించిన రైతులకు, వ్యవసాయ కూలీ పనులకు వెళ్తున్నారు. కానీ వారి పొలాలకు వెళ్లే దారి గుంతల తొవ్వడంతో ముండ్ల కంపలు వేయడం, మూసుకుపోవడంతో కొన్ని సంవత్సరాలు నుంచి 150 ఎకరాలకు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం పరిధిలోని పలు గ్రామాలలో రైతుల పొలాలకు దారి(బాట)లేక నరకయాతన అనుభవిస్తున్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కి రైతులు వెళ్లే పొలం బాట(దారి)సమస్యపై వారి దృష్టికి తీసుకెళ్లి విన్నవించారు.మండల తహసిల్దార్ కు పలు శాఖ అధికారులకు రైతుల బాట సమస్యపై వెంటనే పరిష్కారం చేయాలని ఫోన్లో మాట్లాడుతూ ఆదేశాలు జారీ చేశారు. అట్టి విషయాన్ని పట్టించుకోకుండా దేవరకద్ర ఎమ్మెల్యే మాటలను వినకుండా పెడదారిన పెట్టినరని రైతులు ఆందోళన చెందుతున్నారు.అధికారులు రైతులకు రైతులకు మధ్య గొడవలకు చిచ్చు పెడుతున్నారని పలు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.దీంతో ఆ గ్రామ రైతులు తమ పొలాల్లోకి వెళ్లి సాగు చేసుకునేందుకు దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తరతరాలుగా రైతు కుటుంబాలు నడిచిన దారి ఒక్కసారిగా కనుమరుగవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు దారి చూపి ఆదుకునేది ఎవరని కోరుతున్నారు.

రైతులకు బెదిరింపులు

దారి లేక ఇబ్బందులు పడుతున్నామని అడిగిన కొంతమంది రైతులను రాజకీయ నాయకుల అండతో బెదిరింపులకుపాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మండల అధికారులకు వివిధ పార్టీ రాజకీయ నాయకుల అండదండలతో ఉండడంతో వారు చెప్పిందే చేస్తూ రైతులను బెదిరిస్తూ ఎమ్మెల్యే వచ్చిన కలెక్టర్ వచ్చిన ఈ దారి పరిష్కరించకుండా అడ్డుకుంటామని తెగించి చెప్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.సాగు భూముల్లోకి వెళ్లేందుకు దారి చూపండంటూ పలు గ్రామాల రైతులు కొన్ని సంవత్సరాలుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.దారి లేకపోతే తమ పంట భూములన్నీ బీళ్లుగా మారిపోయాయనికోరుతున్నారు. కావున వెంటనే దేవరకద్ర ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ చొరవ చూపి తమ వ్యవసాయ భూముల్లోకి తాము వెళ్లేందుకు దారి చూపాలని రైతులు వేడుకుంటున్నారు.

రాజధాని నిర్మాణానికి నిధుల మంజూరు..

-ఏడీబీ ఆమోదం !

టీ మీడియా, డిసెంబర్ 12,ఢిల్లీ:రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ) రుణసాయం ఒప్పందానికి ఆమోదం తెలిపింది. మనీలాలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అమరావతి నిర్మాణం కోసం ఏడీబీ ద్వారా రూ.8,000 కోట్ల రుణం అందనుంది.ఇటీవల ఢిల్లీలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులు, కేంద్ర ఆర్థికశాఖ, సీఆర్‌డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీ) అధికారుల మధ్య కీలక చర్చలు జరిగాయి. వచ్చే నెల 19న ప్రపంచ బ్యాంకు బోర్డు సమావేశంలో ఈ ఒప్పందంపై సంతకాలు పూర్తవుతాయి.ఇదంతా పూర్తికాగానే నూతన సంవత్సరంలో తొలివిడత కింద 25 శాతం నిధులు రాష్ట్రానికి అందనున్నాయి. ఈమేరకు తొలివిడతగా జనవరిలో 3 వేల 750 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి అందనుంది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసిన ప్రభుత్వం, నిధులు అందగానే పనులను పరుగులు పెట్టించేందుకు సర్వం సిద్ధం చేసింది.

వాకింగ్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

టీ మీడియా, డిసెంబర్ 12, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు ఆర్యవైశ్య ముద్దుబిడ్డ బచ్చు రాము కి యునైటెడ్ నేషనల్ పీస్ డాక్టరేట్ అవార్డు వచ్చిన సందర్భంగా వనపర్తి గణేష్ గ్రూప్ వాకింగ్ సభ్యులు, బాలాజీ వాకింగ్ గ్రూప్ సభ్యులు న్యాయవాదులు సన్మానం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ వనపర్తి పట్టణ వాసి బచ్చురాము ఇంకా అనేక కార్యక్రమాలు పాల్గొని వనపర్తికి పేరు తేవాలని మరి అదేవిధంగా తిరుమలాయగుట్టను పర్యటక కేంద్రంగా ప్రకటించాలని చెప్పి వారు అందరూ సంతోషంగా ఆశీర్వదించినారు. వనపర్తిని జాతీయ స్థాయిలో నిలబెట్టాలని మరి వీరు చేసిన అనేకమైన పనులను దృష్టిలో పెట్టుకొని మునుముందు పెద్ద ఎత్తున ఇంకా కార్యక్రమాలు చేయాలని ప్రజలను తన శక్తి వరకూ వారికి సమస్యలు తీర్చాలని వారు గ్రూపు సభ్యులు తెలియజేయడం జరిగింది. వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము డాక్టరేట్ తీసుకున్న సందర్భంగా మాట్లాడుతూ గతంలో 2007లో రాత్రి ఒంటిగంటకు సిలిండర్ పేలినప్పుడు మరి వారిని ఇంటిలోనికి ఎవరు వెళ్లకునప్పుడు బచ్చురాము ఇంటిలోకి వెళ్లి వారిని ప్రాణాలు కాపాడి హాస్పిటల్కు తరలించి వారికి వైద్యం కచ్చితంగా అందించాలని డాక్టర్లతో ఆరోజు రాత్రి బస చేయడం జరిగింది. ఈ విధంగా వనపర్తి పట్టణానికి ఎన్నో కార్యక్రమాలు చేయడం బచ్చు రామ్ తెలిపారు. కరోనా సమయంలో దాదాపు వేల మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. మరి ఈ విధంగా నాకు దేవుడిచ్చిన వరకు ప్రతి ఒక్కరికి సహకరిస్తారని వారికి తగిన న్యాయం చేస్తానని బాలాజీ వాకింగ్ గ్రూప్ సభ్యులకు, గణేష్ గ్రూప్ సభ్యులకు న్యాయ వాదులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా వనపర్తి పట్టణ ప్రజలందరికీ తలవంచి శిరసు వంచి నమస్కరిస్తున్నారని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బాలాజీ వాకింగ్ గ్రూప్ మారం బాలేశ్వరయ్య, గోనూరు వెంకటయ్య, కేకే మూర్తి, ప్రకాష్ పాండు, దొంత అశోక్, శ్రీధర్, సుదర్శన్ రెడ్డి, కలకొండ శ్రీనివాసులు, కట్ట సాయి, గ్రూప్ సభ్యులకు మరి ప్రత్యేకంగా న్యాయవాదులకు భాస్కర్ , రాజ్ కుమార్, ధారా వెంకటేష్, గోవింద్ గుప్తా, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

చీడపీడల నివారణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

- ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 12, వనపర్తి బ్యూరో : వాతావరణ మార్పుల కనుగుణంగా పంటలలో సోకే చీడపీడల నివారణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించు కోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల. చిన్నారెడ్డి శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ప్లాంట్ పాథాలజీ అండ్ ఇన్నోవేటివ్ అప్రోచెస్ ఇన్ ప్లాంట్ డిసీజ్ మేనేజ్ మెంట్ అన్న అంశంపై రెండు రోజుల పాటు నిర్వహిస్తోన్న జాతీయ సదస్సు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, ఇండియన్ ఫైటో పాథలాజికల్ సొసైటీ (సెంట్రల్ జోన్), దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ ఫాథాలజీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన కృత్రిమమేధ, మిషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలను సస్యరక్షణలో వినియోగించుకోవాలని సూచించారు. ఆహార, పోషణ, భద్రత కల్పించడంలోనూ వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ వంతు కృషి జరపాలన్నారు. ప్లాంట్ పాథాలజిస్ట్ లే మొక్కల డాక్టర్లని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ %ఖ%. గోపాల్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజి రెడ్డి, గుంటూరు లాం లోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మి ప్రసంగించారు. పంటకోత అనంతర నష్టాలను తగ్గించడంపై ప్లాంట్ పాథాలజీ శాస్త్రవేత్తలు దృష్టి నిలపాలని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రాజిరెడ్డి సూచించారు. మల్టీ డిసిప్లినరీ అప్రోచ్ ప్రస్తుత అవసరమని ఆయన చెప్పారు. పర్యావరణ సమతుల్యతలు పాటించాలన్నారు.

ప్లాంట్ పాథాలజీ రంగం మరింత ఆధునికతను సంతరించుకోవాల్సిన అవసరం ఉందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మి అన్నారు. వివిధ పంటలను సోకే రోగాల నిర్ధారణ, నివారణకు కూడా రిమోట్ సెన్సింగ్ అధ్యయనం ఎంతో అవసరమని ఆమె తెలిపారు. పలు విభాగాలకు చెందిన శాస్త్రవేత్తలు అందరూ కలిసి పనిచేయడం వల్ల సస్యరక్షణలో మెరుగైన ఫలితాలు సాధించ గలమని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కే. గోపాల్ అభిప్రాయ పడ్డారు. అంతకు ముందు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జే. సత్యనారాయణ ప్రసంగించారు. ప్లాంట్ పాథాలజీ రంగంలో చేపట్టాల్సిన పరిశోధనలు వాటి అవసరాలను వివరించారు. ఈ రెండు రోజుల సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశాలను, చేపట్టనున్న ప్రధాన చర్చల గురించిన నివేదికను ఇండియన్ ఫైటో ప్లాంట్ ఫాథాలాజికల్ సొసైటీ (సెంట్రల్ జోన్) అధ్యక్షుడు డాక్టర్ విద్యాసాగర్ వివరించారు. డాక్టర్ జి. రాజేష్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 150 మంది ప్లాంట్ పాథాలజీ విభాగం శాస్త్రవేత్తలు, పిజీ, పిహెచ్డీ విద్యార్థులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చలికాలంలోనూ చిల్డ్ బీరే..

-తెలంగాణలో మందుబాబులు

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్ బ్యూరో: చలికాలంలో చల్లటి చలిలో ఐస్ క్రీమ్ తినేవాడే రొమాంటిక్ ఫెలో అని ఓ సినిమా డైలాగ్. తెలంగాణ మద్యం ప్రియులు అదే ఫార్ములా ఫాలో అవుతున్నారు. ఇంత చలిలోనూ చిల్డ్ బీరే కావాలంటున్నారు. చల్లటి వెదర్లో ఓ కూల్ బీర్ తాగడం వెరీ స్పెషల్ అంటున్నారు. మామూలుగా మద్యం అమ్మకాల విషయంలో సీజన్ల వారీగా విస్కీ, బ్రాందీ, బీరు, వోడ్కా సేల్స్ మారుతూ ఉంటాయి. వేసవికాలంలో బీర్లకు యమగిరాకి ఉంటుంది. కొన్ని బ్రాండ్ బీర్లు అయితే దొరకడమే కష్టం.. ఇక చలికాలంలో విస్కీ, బ్రాందీ సేల్స్ విపరీతంగా ఉంటాయి. వర్షాకాలంలో మాత్రం అన్ని రకాల మద్యం అమ్మకాలు దాదాపు ఓకే రకంగా కనిపిస్తాయి. ఇది ఎప్పుడు ఉండే లెక్కే.. కానీ ఈ చలికాలం లెక్క మారింది. గతంతో పోలిస్తే 33% బీర్ల అమ్మకాలు పెరిగాయి. అంతేకాదు విస్కీ, స్కాచ్ అమ్మకాలు తగ్గడం గమనార్హం. నవంబర్ నెలలో 40 లక్షల 48 వేల కేసుల బీర్లు అమ్ముడుపోయాయి. కానీ 27 లక్షల 17వేల కేసుల లిక్కర్ మాత్రమే సేల్ అయింది. లిక్కర్తో పోలిస్తే 13 లక్షల 30 వేల కేసులు బీర్లు ఎక్కువ తాగేశారు మద్యం ప్రియులు. గత ఏడాది ఇదే సీజన్లో 27 లక్షల కేసుల బీర్ బాటిల్స్ మాత్రమే అమ్ముడయ్యాయి. అంటే 33 శాతం బీర్ల అమ్మకాలు ఈ ఏడాది పెరిగాయి. ఇందుకు చాలా కారణాలు కనిపిస్తున్నాయి. ఈ చలికాలం అనుకున్నంత టెంపరేచర్లు పడిపోకపోవడం%ొ% వింటర్ సీజన్ కూడా ఆలస్యంగా ప్రారంభం కావడం.. వాటితోపాటు బీర్లలో రకరకాల కొత్త బ్రాండ్స్ మార్కెట్లోకి రావడం.. బీర్ల సేల్స్ పెరగడానికి రీజన్స్గా చెప్పకోవచ్చుమొత్తం రాష్ట్రంలో తయారవుతున్నవి ఆరు రకాల బీర్లు. ఇవి కాక తెలంగాణకు ఇతర ప్రాంతాల నుంచి సప్లై అవుతున్నవి 65 రకాలు. దాదాపుగా దేశంలో దొరికే ప్రతి బీర్ బ్రాండ్ తెలంగాణలో కూడా దొరుకుతుంది. ప్రీమియం బీర్లు కూడా ఈ మధ్య మన మార్కెట్లోకి వచ్చాయి. దీంతో ఓసారి టేస్ట్ చూద్దామని బీర్ తాగుతున్న వాళ్ళ సంఖ్య కూడా పెరిగింది. అందుకే బీర్ సేల్స్ పెరిగినట్లు తెలుస్తోంది.

కిషన్ రెడ్డిని కలిసిన సీఎం రేవంత్..

టీ మీడియా, డిసెంబర్ 12, హైదరాబాద్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం కిషన్ రెడ్డిని కలిశారు. కిషన్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పారు. రేవంత్ రెడ్డికి కూడా కిషన్ రెడ్డి శాలువా కప్పారు. అనంతరం ఇరువురు కాసేపు వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ భేటీలో కాంగ్రెస్ ఎంపీలు కూడా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆ తర్వాత కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ కానున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై

బీజేపీ భారీ బైక్ ర్యాలీ

రేవంత్ రెడ్డి నువ్వు మగాడివైతే ఓవైసీ ఫాతిమా కాలేజ్ ను కూలగొట్టు

జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

టీ మీడియా, డిసెంబర్ 12, వనపర్తి బ్యూరో : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్య వాళ్లపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి నారాయణ ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గం స్థాయి భారీ బైక్ ర్యాలీ, రాజీవ్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొన్ని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 7న గద్దెనెక్కి డిసెంబర్ 9 న రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి సంవత్సరం గడిచిన ఇప్పుడు కేవలం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తానని చెప్పి తీరా ఇంటికి ఒకరికి రుణమాఫీ చేశాడని కాంగ్రెస్ చేసేది ఒకటి చెప్పేది ఒకటి తీవ్రంగా విమర్శించారు. 6 గ్యారంటీలకు ఆశపడి దిక్కుమొక్కు లేని నాయకులు ఎమ్మెల్యేలు అయ్యారని వారిలో వనపర్తి ఎమ్మెల్యే ఒకరని 2500కు నమ్మి ఓటేస్తే మహిళకు మోసం చేశాడని 4000 పెన్షన్ పేరుతో ముసలి వాళ్ళను చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు అని మోసం చేశాడు. ఒకటి కాదు రెండు కాదు 66 అబద్ధాలు చేసి అందరిని మోసం చేశాడని పాలమూరు రంగారెడ్డి సోమశిల నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాల ఉసే లేదని ముఖ్యమంత్రి మంత్రులకు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలని ఆడపిల్ల పెళ్లికి లక్షతో పాటు బంగారం ఎక్కడ ఫై బంగారం రాక పోవడంతో అమ్మాయిలను కాపురాలకు తీసుకెళ్లడం లేదని హైడ్రా పేరిత హంగామా తప్ప ఏమీ లేదని బలిసినోడు ఇది ఒక్క బంగళ మిగతా పేదోళ్లకు ఇల్లు కూల్చాడని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇల్లే హైడ్రా పరిధిలో ఉందని రేవంత్ రెడ్డికి దమ్ముంటే నువ్వు మగాడివైతే చెరువు మధ్యలో కట్టిన ఫాతిమా కాలేజీ ని కుల కొట్టాలి కొట్టాలని ఓవైసీ బ్రదర్స్ పేరు చెబితే రేవంత్ రెడ్డికి ప్యాంటు తడుస్తుంది అని విమర్శించారు. భారతదేశం నుండి విడిపోయిన నాడు బంగ్లాదేశ్ లో 13 శాతం మంది హిందువులు ఉంటే నేడు ఒక శాతానికి పడిపోయారని చర్చిలకు, మసీదులకు, దర్గాలకు, మొక్కే శాంతికాముకులు హిందువులని కానీ నేడు బంగ్లాదేశ్లో రోజు వందలాది మంది హిందువులను ఊచకోత కోస్తున్నారని దీనిపై సోనియా రాహుల్ మల్లికార్జున కార్గే ఏమి మాట్లాడాలని కేవలం ప్రశాంతంగా ఉన్న భారతదేశంలో ఏ విధంగా చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని అదే ఆలోచనలతో 40 పార్టీల సమూహంతో కలిసి పోటీ చేసిన మహారాష్ట్రలో బిజెపి రెట్టింపు సీట్లో గెలిచింది కానీ కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వనపర్తి ప్రజలు చాలా తెలివైన వారిని గత పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీకి మద్దతుగా 63,000 ఓట్లతో రెండవ స్థానం నిలిపించారని మీరందరి అభిమానం ఉంటే రాబోయే ఎన్నికల్లో బిజెపి మొదటి స్థానంలో ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ఎవరు కూడా నమ్మవద్దని పిలుపునిచ్చారు.

ర్యాలీలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, మోర్చాల రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్ , అలివేలమ్మ, కదిరే మధు, మంత్రి సుధీర్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, జిల్లా నాయకులు కుమారస్వామి, సుమిత్రమ్మ, మాజీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన, సీతారాములు, వెంకటేశ్వర రెడ్డి , భాశెట్టి శ్రీను, పెద్దిరాజు, బోయెల్ల రాము, ముప్పూరి చెన్నయ్య, మండల అధ్యక్షులు సంద వెంకటేష్, తిరుపతి రెడ్డి , అజయ్ గౌడ్ కావలి తిరుపతయ్య , కంచ ఆంజనేయులు, నారాయణ సాగర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

కదల్లేకపోతున్నా.. ఆరోగ్యం క్షీణిస్తోంది

-పద్మవిభూషణ్ తీజన్ బాయి

టీ మీడియా, డిసెంబర్ 12, రాయ్పూర్ : పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులు పొందిన అంతర్జాతీయ కళాకారిణి తీజాన్ బాయి గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. పక్షవాతం, మధుమేహం కారణంగా మంచానికే పరిమితమయ్యారు. కదల్లేకపోతున్నా.. ఆరోగ్యం క్షీణిస్తోంది.. ఫించన్ ఇవ్వండి మహాప్రభు.. వేడుకున్న పద్మవిభూషణ్ తీజన్ బాయి నేను పాండవని జానపద గాయని తిజాన్ బాయిని..' అంటూ ధీనంగా రాసిన లేఖ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. దేశంలోనే ప్రతిష్టాత్మక పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులు పొందిన అంతర్జాతీయ కళాకారిణి తిజాన్ బాయి, మహాభారత ఇతిహాసంలోని పాండవుల కథలను సాంప్రదాయక గాన శైలిలో పాడారు. పాండవని శక్తివంతమైన మనోహరమైన ప్రదర్శనలకు పేరుగాంచిన తీజన్ బాయి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె ఆర్థిక పరిస్థితి క్షీణించింది. రోజు రోజుకీ ఆమె ఆరోగ్యం క్షీణిస్తోంది. అయితే ప్రభుత్వం నుంచి అందాల్సిన పింఛన్ గత 9 నెలలుగా రావడం లేదు. దీంతో ఆమె చికిత్సపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు జానపద గాయని తీజన్ బాయి స్వయంగా ప్రభుత్వానికి లేఖ రాశారు. తీజాన్ బాయి గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తీజన్ బాయి కుటుంబ సభ్యులు తెలిపారు. గత రెండు రోజుల నుంచి ఆమెకు బీపీ కూడా పెరిగింది. అయితే చికిత్స చేయించేందుకు ఆర్థిక స్తోమత లేక కుటుంబసభ్యులునానావస్థలుపడుతున్నారు. దీనికి తోడు గత మార్చి నుంచి రూ.5వేలు పింఛను అందలేదు. ఇన్ని నెలలుగా పింఛన్ రాకపోవడంతో సరైన వైద్యంచేయించలేకపోతున్నామని కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తీజాన్ బాయి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే రాయ్పూర్లోని సాంస్కృతిక శాఖకు లేఖ ఇంకా చేరలేదు. ఆమెకు చికిత్స అందించేందుకు ప్రత్యేక వైద్యుల బృందాన్ని నియమించామని, అయితే వారు కూడా సక్రమంగా రావడం లేదని, అప్పుడప్పుడు మాత్రమే వస్తున్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

ఈ క్రమంలోనే మరోసారి కలెక్టర్కు ఇచ్చిన దరఖాస్తులో, "నేను పాండ్వానీ జానపద గాయని పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ శ్రీమతి తీజన్ బాయి, వయస్సు 78 సంవత్సరాలు, ఛత్తీస్గఢ్లోని గనియారి, జిల్లా దుర్గ్కు చెందిన వారు. గత రెండు సంవత్సరాలుగా పక్షవాతం కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాను. మధుమేహం, ఇతర వ్యాధుల కారణంగా నడవలేకపోతున్నాను. దినచర్యను బెడ్పై మాత్రమే చేయవలసి వస్తుంది. వృద్ధాప్యం, అనారోగ్య కారణాల వల్ల స్టేజ్ ప్రజెంటేషన్ ఇవ్వలేకపోతున్నాను. దీంతో తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాను. కుటుంబం, ఢిల్లీ సంగీత నాటక అకాడమీ కళాకారుల మద్దతుతో చికిత్స కష్టంగా జరుగుతోంది. ప్రస్తుతం, నా కొడుకు చనిపోవడంతో కుమార్తె భర్త అల్లుడు మీద ఆధారపడి ఉన్నాను. అతని పొదుపు కూడా చికిత్స కోసం ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మందులు కొనుక్కోలేక వైద్యం చేయించుకోలేకపోతున్నాను. కావున, దయచేసి నా జీవనం, చికిత్స కోసం కళాకారులకు ఇచ్చే పెన్షన్, నెలవారీ సహాయం మొత్తాన్ని ఆమోదించవలసిందిగా వినమ్రంగాఅభ్యర్థిస్తున్నాను." అంటూ పాండ్వానీ జానపద గాయని తీజన్ బాయి లేఖలో పేర్కొన్నారు. డిసెంబర్ 10వ తేదీన తన నివాసానికి వచ్చిన రాయ్పూర్లోని సాంస్కృతిక శాఖ అసిస్టెంట్ గ్రేడ్-2 రాబర్ట్సన్ దాస్కు తీజన్ బాయి ఈ దరఖాస్తును అందించారు. తీజాన్బాయి తన పాండ్వానీ గానంతో ప్రపంచాన్ని మైమరిపిచారు. సొంత రాష్ట్రం ఛత్తీస్గఢ్ తోపాటు భారతదేశానికి కీర్తి తీసుకువచ్చారు. అయితే ప్రస్తుతం గత రెండేళ్లుగా పక్షవాతం రావడంతో మంచంపై నుంచి లేచి నడవలేకపోతున్నారు. కనీస మాట్లాడలేకపోతున్నారు. తన కోడలు వేణు చేతిరాతతో రాసిన దరఖాస్తుపై బొటన వేలి ముద్ర వేసి అధికారికి విజ్ఞప్తి చేశారు. ఈ లేఖ తర్వాత, సాంస్కృతిక శాఖ ప్రతినిధులు కోడలు వేణు నుండి ఇప్పటివరకు తీజన్ చికిత్సకు అయిన ఖర్చుల గురించి సమాచారం తీసుకున్నారు. చికిత్సకు సంబంధించిన పత్రాలు, మందుల కొనుగోలుకు సంబంధించిన ఒరిజినల్ బిల్లులను కూడా అధికారులు అడిగారు. దీంతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, అఫిడవిట్, ఇతర ముఖ్యమైన పత్రాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.. ఇక ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ రిచా ప్రకాష్ చౌదరి స్పందించారు. తీజాన్ బాయి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుందని, ఆమెకు గత 9 నెలలుగా పింఛను అందడం లేదని తెలిపారు. ఇప్పుడు అది కూడా అందుబాటులోకి రానుంది. వీరికి ప్రభుత్వం నుంచి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ వహించేందుకు హెల్త్ టీమ్ను ఏర్పాటు చేశామని తెలిపారు. రోజూ వెళ్లి ప్రత్యేక వైద్యునితో ఫిజియోథెరపీ చేయిస్తామన్నారు. తీజాన్ బాయికి పింఛను వస్తోందని, మధ్యలో ఆమె ఖాతాలో ఏదో సమస్య ఉందని, ఇది పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర తెలిపారు.

కేరళ, తమిళనాడు

పరస్పర సహాయం

-పినరయి విజయన్

టీ మీడియా, డిసెంబర్ 12, వైకోమ్ : తమిళనాడు, కేరళలు పరస్పరం సహకరించుకోగలవని, సహకార సమాఖ్య విధానానికి రెండు రాష్ట్రాలు నిజమైన ఉదాహరణగా నిలుస్తున్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. వైకోమ్ బీచ్లో గురువారం జరిగిన తంబై పెరియార్ మెమోరియల్, పెరియార్ లైబ్రరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విజయన్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% సహకారం అనేది మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ కొనసాగుతోందని అన్నారు. ఆర్థిక స్వయంప్రతిపత్తితో సహా రాష్ట్రాల హక్కులపై నిరంతరం ఆక్రమణలు జరుగుతున్న ఈ దశలో మిగతా రాష్ట్రాల మధ్య కూడా ఇలాంటి సహకారం విస్తరించాలని విజయన్ అన్నారు. వైకోమ్ సత్యాగ్రహంలో సరిహద్దులు దాటి సహజీవనం, సహకారాన్ని చూశాం. కేరళ, తమిళనాడులు ఆ సహజీవనాన్ని, సహకారాన్ని కొనసాగిస్తున్నాయి. వ్యక్తుల ఆత్మగౌరవం కోసం పెరియార్ నిలబడితే, రాష్ట్రాలు%ొ% వారి ఆత్మగౌరవం కోసం నిలబడాలని కాలం కోరుతోంది. కాలం కోరుకునే విధంగా కేరళ, తమిళనాడులు పరస్పర సహకారాన్ని ముందుకు తీసుకుపోతాయనడంలో సందేహం లేదు అని ఆయన అన్నారు. పెరియార్ స్మారకం పునరుద్ధరణలో కూడా అదే స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపిస్తుందని, రానున్న కాలంలో రెండు రాష్ట్రాలు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. పెరియార్ అలియాస్ ఈవి రామస్వామి నాయక్కర్ భారతదేశం అంతటా సంఘ సంస్కర్తలలో ముందంజలో ఉన్నారు. శ్రీ నారాయణుడిని కేరళీయులందరూ గురువుగా పిలుచుకున్నట్లే, ఈవీఆర్ని తమిళులందరూ గౌరవంగా పెరియార్ అని పిలుస్తారు. వైకోమ్ మహాదేవ దేవాలయం చుట్టుపక్కల ఉన్న మార్గాల్లో నడవడానికి అవార్ల హక్కు కోసం జరిగిన సత్యాగ్రహంలో పెరియార్ కీలకపాత్ర పోషించారు. పెరియార్, ఇతర నాయకులు ఉద్యమ స్వేచ్ఛను నిరాకరించడాన్ని మలయాళీలకే కాదు, దేశ ప్రజల సమస్యగా భావించారు. ఏప్రిల్ 13, 1924న పెరియార్ వైకోమ్ సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. దాంతో వైకోంలో జనసముద్రం పోటెత్తింది. ట్రావెన్కోర్ పరిపాలన సూచనల మేరకు అతన్ని అరెస్టు చేసి ఆరుకుట్టి జైలులో ఉంచారు. విషయం తెలిసిన వెంటనే భార్య నాగమ్మ వైకొం వచ్చింది. మహిళల భాగస్వామ్యంతో సత్యాగ్రహం ప్రాముఖ్యతపై పెద్దఎత్తున ప్రచారం చేశారు. స్త్రీల వివాహ వయస్సును పెంచడం, భర్తను ఎంపిక చేసుకునేందుకు, విడాకులు తీసుకోవడానికి అనుమతించడం వంటివి పెరియార్ జోక్యంతో సాధించిన చారిత్రాత్మక విజయాలు. పెరియార్ యొక్క అన్ని నిశ్చితార్థాలలో నాగమ్మ సమానంగా పాల్గొనేవారు. ఆరుకుట్టి జైలు నుంచి విడుదలైన పెరియార్ మళ్లీ సత్యాగ్రహంలో చురుకుగా పాల్గొనడంతో ప్రభుత్వం ఆయనను బహిష్కరించింది. పెరియార్ ట్రావెన్కోర్ పాలకుల ఆజ్ఞను ఉల్లంఘించడంతో ఆయనను మళ్లీ జైలులో పెట్టారు. ఆ తర్వాత రాజు వర్ధంతి సందర్భంగా పెరియార్ ఇతర సత్యాగ్రహులు ఆ తరువాత విడుదలయ్యారు. ఈ విధంగా వైకోమ్ సత్యాగ్రహానికి పెరియార్ నిస్వార్థ నాయకత్వాన్ని అందించారని విజయన్ వివరించారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు ముఖ్యమంత్రిస్టాలిన్ వైకోమ్ తంబై పెరియార్ మెమోరియల్. పెరియార్ లైబ్రరీని జాతికి అంకితం చేశారు. ఇరు రాష్ట్రాల మంత్రులతో సహా నాయకులు, సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా%ొ% వైకోమ్ అవార్డు గ్రహీత కన్నడ రచయిత దేవనూర మహాదేవన్ను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సత్కరించారు. ముఖ్య అతిథిగా ద్రవిడ కజక అధ్యక్షుడు కె.వీరమణి హాజరయ్యారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల మంత్రులు, నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాగా, వైకోమ్ సత్యాగ్రహ నాయకుడు తంతై పెరియార్ జ్ఞాపకార్థం తమిళనాడు ప్రభుత్వం వైకంలోని తంబై పెరియార్ మెమోరియల్ లైబ్రరీని స్థాపించింది. వైకోమ్ సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా, గత ఏడాది వైకోమ్లో పర్యటించిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, వైకోమ్ నగరంలోని తంతై పెరియార్ మెమోరియల్, లైబ్రరీ పునరుద్ధరణకు రూ.8.14 కోట్లు మంజూరు చేశారు.

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఎజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్కి లోబడి నిర్వహణలో ఉన్న జీ